క్లుప్తంగా

నేడు బండలాగుడు పోటీలు

సింహాద్రిపురం : మండలంలోని అంకాలమ్మగూడూరులో వెలసిన అంకాలమ్మతల్లి తిరుణాల పురస్కరించుకుని గురువారం బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ అశోక్‌రెడ్డి తెలిపారు. గెలుపొందిన వృషభాలకు బహుమతులు కూడా ప్రదానం చేయనున్నట్లు ఆయన చెప్పారు.పోటీలు ఉదయం 7 గంటల నుంచి ప్రారంభం అవుతాయని ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, బాబురెడ్డి, నర్సారెడ్డి, ధృవకుమార్‌రెడ్డి, రమణారెడ్డిలు తెలిపారు.

పోలీసుల కవాతు



కవాతు నిర్వహిస్తున్న డీఎస్పీ, సీఐలు,

పులివెందుల : జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో పూలఅంగళ్ల సర్కిల్ నుంచి వెంకటేశ్వరస్వామి గుడి మీదుగా పాతబస్టాండ్ వరకు కేంద్ర, రాష్ట్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టేందుకు చర్యలు చేపట్టారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పులివెందుల పట్టణ సీఐ శంకర్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ సురేష్‌రెడ్డి, సీఐ శ్రీనివాసనాయక్, పులివెందుల ఎస్సై అరుణ్‌రెడ్డి, తొండూరు ఎస్సై లక్ష్మినారాయణ, వేముల ఎస్సై ధనుంజయుడు పాల్గొన్నారు.

సమస్యల సాధనకు పోరాడుదాం

వేంపల్లె : భవన నిర్మాణ కార్మికుల సమస్యల కోసం సమష్టిగా పోరాడుదామని కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు బాలాజీ, సంయుక్త కార్యదర్శి ఓబులేసులు అన్నారు. బుధవారం మే డే సందర్భంగా వేంపల్లె నాలుగురోడ్ల కూడలిలో కార్మికులందరూ కలిసి జెండాను ఎగురవేశారు. కోశాధికారి నాగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు దస్తగిరి, ఏఐటీయూసీ కార్యదర్శి బ్రహ్మం, సభ్యులు సుబ్బారావు, బత్తల చలపతి, మల్లీ, కృష్ణయ్య, సిద్ధయ్య, బుజ్జిబాబు, చిన్నోడు, రామాంజనేయులు, శ్రీనివాసులు, దేవరాజు, పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై నిందలు వేయడం సరికాదు

వేంపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై నిందలు వేయడం సరికాదని జిల్లా వైఎస్సార్ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి మస్తాన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ల్యాండ్ టైట్లింగ్ చట్టం కేంద్ర ప్రభుత్వం అమలుచేసే చట్టమని తెలిపారు. అయితే టీడీపీ అధినేత చంద్రబాబు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారన్నారు.ఈ చట్టంతో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. 14ఏళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబుకు ఈ విషయం తెలిసినప్పటికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఒకవేళ ఈ చట్టం గురించి అవగాహన ఉంటే కేంద్రంలోని బీజేపీతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు, ప్రధాని మోదీని ఎందుకు నిలదీయలేదో? చెప్పాలన్నారు.ఎన్ని కుట్రలు పన్నినా వైఎస్ జగన్‌హన్‌రెడ్డి మళ్లీ సీఎం కావడం ఖాయమని వెల్లడించారు.

సింహాద్రిపురం..

ప్రగతికి సింహద్వారం



పైడిపాలెం డ్యాం



నూతన ప్రభుత్వ కార్యాలయాలు

ప్రభుత్వ కార్యాలయాలకు మహర్దశ

శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ కార్యాలయాలకు ఈ ఐదేళ్లలో మహర్దశ పట్టింది. తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్ కార్యాలయాలకు రూ.8.35కోట్లతో భవనాలను ఏర్పాటు చేశారు. రూ.5.5కోట్లతో చిల్డ్రన్ ప్లే ఎక్విప్మెంట్‌తో కూడిన వైఎస్సార్ మెమోరియల్ పార్కు, రూ.7.95కోట్లతో నూతన ఆర్టీసీ బస్టాండు నిర్మాణం పూర్తి కావచ్చింది. అలాగే రూ.4.5కోట్లతో మార్కెట్‌యార్డు, గోడ నిర్మాణం, రూ.11.09కోట్లతో సింహాద్రిపురం ప్రధాన రహదారుల విస్తరణ, సుందరీకరణ పనులు మండల వ్యాప్తంగా 12 సచివాలయ భవనాలను నిర్మించారు. ఒక్కోభవనం రూ.40లక్షల వ్యయంతో నిర్మించారు. రూ.17.50లక్షలు వ్యయంతో 8 వైఎస్సార్ విలేజ్ హెల్త్‌క్లినిక్ భవనాలు, ఒక్కో రైతుభరోసా కేంద్రానికి(ఆర్‌బీకే) రూ.21.80లక్షలతో 12 నిర్మించారు. అలాగే జీకేఎల్‌ఐ గెస్ట్‌హౌస్, ఆఫీస్‌ను రూ.3కోట్లతో నిర్మించారు. ముస్లిం సోదరులకు రూ.2కోట్లతో షాదీఖానా నిర్మాణం చివరి దశలో ఉంది.

సింహాద్రిపురం : పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురం మండలంలో గత ఐదేళ్లలో ప్రగతి పరుగులు తీసింది. ప్రభుత్వ పనితీరుతో గ్రామాల ముఖ చిత్రాలు మారాయి. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని అభివృద్ధి కార్యక్రమాల ద్వారా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ప్రజల ముంగిట నిలపడంలో ప్రభుత్వం విజయం సాధించింది. మండలంలో రూ.602కోట్లతో ప్రధాన రహదారులు, రోడ్డు విస్తరణ పనులు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు, పార్కులు, ఆలయాలు, గ్రామీణ ప్రాంతాలకు లింకురోడ్డు పనులు పూర్తి చేశారు. వెరసి ప్రగతి పట్టాలెక్కింది. సంక్షేమం వెల్లివిరిసింది. దీంతో ప్రజలు ఆనందంగా జీవిస్తున్నారు

ఆలయాల నిర్మాణం



నూతన భానుకోట ఆలయం

రూ.3.85కోట్లతో నూతన ఆలయాల నిర్మాణాలు జరిగాయి. రూ.3.54కోట్లతో భానుకోట ఆలయాన్ని అభివృద్ధి చేసింది. మండలంలో మొత్తం 10712 కుటుంబాలు ఉండగా ప్రభుత్వ సంక్షేమం పథకాల ద్వారా 10315 కుటుంబాలకు లబ్ధి చేకూరింది. ఇవే కాక డీబీటీ ద్వారా 63,624 మందికి రూ.232.93కోట్లు, నాన్ డీబీటీ ద్వారా 14,768 మంది లబ్ధిదారులకు రూ.15.87కోట్లు అందించారు. ఇవి కాక ప్రభుత్వం డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేసింది. గ్రామాల్లో సీసీ రోడ్లు, శ్మశాన వాటిక ప్రహరీ గోడలు నిర్మించి ప్రతి గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దింది.

రైతు సంక్షేమం లక్ష్యం..

రూ.17.56కోట్లతో క్రాప్ ఇన్సూరెన్స్ మండలంలో బత్తాయి రైతులకు రూ.15.96కోట్లు, పత్తి రైతులకు రూ.1.3కోట్లు ప్రభుత్వం అందించింది. వైఎస్సార్ జలకళ ద్వారా రూ.1.59కోట్లతో 159 మంది రైతుల పొలాల్లో సాగునీటి బోర్లు మోటర్లు వేయించింది. రాష్ట్ర ప్రభుత్వం అమూల్ సమన్వయం ద్వారా 21 గ్రామాల్లో 674మంది పాడి రైతుల నుంచి రోజుకు 2936లీటర్ల పాల సేకరణ జరుగుతోంది. రైతులకు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా ఆర్బీకేల ఎరువులు, పురుగుమందులు అందుతున్నాయి.

రూ.19.53కోట్లతో నూతన పాఠశాల భవనాలు, తరగతి గదుల ఆధునికీకరణ పనులు రూ.4.89 కోట్లతో బిదినంచెర్ల, కోరగుంటపల్లె నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భవనాలు, సింహాద్రిపురం పీహెచ్‌సీ ఆధునికీకరణ, 8 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ప్రజలకు వైద్యం అందుబాటులోకి వచ్చింది.

జలం.. జీవం

ప్రభుత్వం రైతు కళ్లలో ఆనందం చూడడానికి, ఒక ఎకరా పంట కూడా ఎండకుండా చూడడానికి పార్నపల్లె జలాశయంలో 10 టీఎంసీల నీరు పైడిపాలెం జలాశయంలో 6 టీఎంసీల నీరు నిల్వ చేసింది.జీకేఎల్‌ఐ కాలువ అసంపూర్తి పనులు పూర్తి చేయడం ద్వారా మండలంలోని జంగంరెడ్డిపల్లె, పైడిపాలెం, కసునూరు, ముసల్‌రెడ్డిపల్లె, తెలికి, అహోబిలం గ్రామాల్లో 5300 ఎకరాలను సాగులోకి తీసుకొచ్చింది. అలాగే సంతకొవ్వూరు కెనాల్ నుంచి ప్రత్యేక కాలువ ఏర్పాటు ద్వారా లోమడ, భానుకోట చెరువులో నీరు నింపింది. దీంతో పరిసర ప్రాంత రైతులకు ప్రయోజనం చేకూరింది. పీబీసీ కెనాల్ 1ఆర్ మైనర్ ఆధునీకరణ ద్వారా బలపనూరు గ్రామంలో 3వేల ఎకరాలకు సాగునీరు పీబీసీ కెనాల్ ద్వారా ముసల్‌రెడ్డిపల్లె, సుంకేసుల, నంద్యాలంపల్లె గ్రామాల్లో 2వేల ఎకరాలకు సాగునీరు అందించింది. అంతేకాక 241 మంది అరటి రైతులకు పాడా నిధుల ద్వారా రూ.98.09లక్షల ఆర్థిక సాయం అందించారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



పైడిపాలెంలోని జీకేఎల్‌ఐ గెస్ట్‌హౌస్, భవనం



వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్



వైఎస్సార్ చిల్డ్రన్ పార్కు



సింహాద్రిపురంలో ఏర్పాటు చేసిన వీధిలైట్లు, సీసీరోడ్డు

కార్మికులకు అండగా ఉంటాం

వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డిలు



కార్మిక సంఘం నాయకులతో వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్ : కార్మికుడు లేనిదే వ్యవస్థే లేదని వారికి అండగా ఉంటామని మున్సిపల్ ఇన్‌ఛార్జ్ వైఎస్ మనోహర్‌రెడ్డి, లింగాల మండల వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు చలపతి, కార్పెంటర్ సంఘం అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ అసోషియేషన్ అధ్యక్షుడు సుభాన్‌బాషా, వర్కింగ్ ప్రసిడెంట్ టైటస్, కార్మిక సంఘం సెక్రటరీ సనాల ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు.మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు కొంగనపల్లి మురళీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పాత మార్కెట్ ఆంజనేయస్వామి ఆలయ సమీపంలోని సంఘం కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ కార్మికులంతా ఐకమత్యంతో ఉండాలన్నారు. కార్మికులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీని ఆదరించాలని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కార్మిక సంఘం నాయకులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ హఫీజ్, కౌన్సిలర్ కోడిరమణ, భవననిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి రవి, సభ్యులు శ్రీను, రామాంజి, ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ నాయకులు సుభాన్, రాము, తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)కు (రేపు) శుక్రవారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణుల ఆధ్వర్యంలో చెవిలో చీము కారడం, చెవి నొప్పి, చెవిలో శబ్దాలు, చెవిలో కర్ణభేరికి రంధ్రం, ముక్కు దూలం సరిచేయడం, అలర్జీ, సైనసైటిస్, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వర పేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయడం, గొంతులో ఇన్ఫెక్షన్, మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తల తిరుగుట చికిత్స, చెవి, ముక్కు, గొంతునకు సంబంధించిన అనేక సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 నంబర్లలో సంప్రదించాలన్నారు.

నేత్రదానం



టెక్నీషియన్ హరీష్‌కు కార్నియాలను అందజేస్తున్న కుటుంబ సభ్యులు

సింహాద్రిపురం : మండలంలోని నంద్యాలంపల్లె గ్రామానికి చెందిన భూమిరెడ్డి రాములమ్మ (74) మరణించడంతో ఆమె కుమారులు ప్రతాప్‌రెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, కుమార్తె శకుంతల, కోడళ్లు ప్రభావతి, నాగరత్నమ్మ, మనవడు జగదీశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మనవరాళ్లు శ్వేత, చెన్నకుమారి, చామంతిలు నేత్రదానానికి అంగీకరించారు. ఈమేరకు స్నేహిత అమృతహస్తం సేవాసమితి నేత్రసేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకి సమాచారం ఇచ్చారు. దీంతో టెక్నీషియన్ హరీష్, పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రఫీలతో మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుంచి కార్నియాలను సేకరించి హైదారాబద్‌లోని నేత్రనిధికి పంపారు.



రాజుకి కార్నియాలను అందజేస్తున్న దృశ్యం

పులివెందుల టౌన్ : పట్టణంలోని విశ్వభారతి కాలనీకి చెందిన కొత్త రోషమ్మ (92) బుధవారం మరణించడంతో ఆమె కుమారులు సూర్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రవికుమార్, కుమార్తె సుజాతమ్మ, కోడళ్లు ఉషారాణి, సుజాతమ్మ, మనవళ్లు రజనికుమార్, ఉదయ్, బాలాజీ, మనవరాళ్లు కవిత, తులసి, భారతి, వాసవి, అనూష, దీప్తిలు నేత్రదానానికి అంగీకరించారు. ఈమేరకు స్నేహితఅమృతహస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకి సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపినట్లు రాజు తెలిపారు.

ప్రజాసంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం



వెంకటాపురం గ్రామంలో వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రచారం



వృద్ధురాలిని ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ ప్రమీలమ్మ



ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్ సమతారెడ్డి

పులివెందుల టౌన్ : ప్రజల సంక్షేమమే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని, ఆయన మళ్లీ సీఎం అయితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన తనయుడు వైఎస్ కిరణ్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డిలతో కలిసి కడపరోడ్డు, చందమామడాబా, నందిక ఆసుపత్రి, వెంకటాపురం, జెండామానువీధి, తూర్పుఆంజనేయస్వామి ఆలయం, రిజిష్టర్ కార్యాలయం, మిస్సమ్మబంగ్లా, తదితర ప్రాంతాలలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంట్‌కు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ ఇన్‌ఛార్జ్‌లు చంద్రమౌళి, పార్నపల్లి కిషోర్, కోఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్లు కోడిరమణ, విజయ్‌కుమార్ నాయుడు, ఖాదర్‌బాషా,రంగనాయకులు, అంకాలమ్మ ఆలయ చైర్మెన్ నాగేంద్ర ప్రసాద్, బలిజ సంఘం అధ్యక్షులు గూడూరు గురుప్రసాద్, వైఎస్సార్సీపీ ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డేనియల్, యువజన జిల్లా కార్యదర్శి, వైఎస్సార్సీపీ నాయకులు కొమెర హరినాథ్, సాకె నరేష్, ప్రశాంత్, సిద్ధయ్య, సంపత్, బాబయ్య, నాగరాజు, శేఖర్‌నాయుడు, తోటంశెట్టి హరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలి

పులివెందుల టౌన్ : వైఎస్సార్సీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ పేర్కొన్నారు. బుధవారం గుంతబజారు, అమ్మవారిశాలవీధి తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి అవినాష్‌రెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అరుణ, హేమలత పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

వేంపల్లె : సంక్షేమం, అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సతీమణి వైఎస్ సమతారెడ్డి, వైఎస్ బంధువు డాక్టర్ లికితారెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి సతీమణి సుమతిరెడ్డిలు అన్నారు. బుధవారం వేంపల్లెలో పప్పుల బజార్, జెండామాను వీధి, మేదర వీధి, గరుగువీధి తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి భారీమెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మెన్ సతీష్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సర్పంచ్ శ్రీనివాసులు, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ షబ్బీర్‌వల్లి, మైనింగ్ అండ్ మినరల్స్ రాష్ట్ర డైరెక్టర్ సల్మా, ఎంపీటీసీలు ఎంహెచ్ హబీబుల్లా, భారతి, బ్రహ్మయ్య, బాబాషరీఫ్, రాజ్‌కుమార్, రహంతుల్లాఖాన్, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

ఈ ఐదేళ్ల కాలంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం మేలు చేసిందని భావిస్తేనే ఆదరించాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సతీమణి వైఎస్ సమతారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు యువరాజ్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక శ్రీరామ్‌నగర్‌గుట్ట, కాలేజీరోడ్డు, మదీనాపురం, పకీరుపల్లె, తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి సతీమణి సుమతిరెడ్డి, జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుపరిపాలన జగనన్నతోనే సాధ్యం

పులివెందుల రూరల్ : రాష్ట్రంలో సుపరిపాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని పులివెందుల మండల వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జ్ చవ్వా దుష్యంత్‌రెడ్డి, యువనాయకుడు కౌశిక్‌రెడ్డిలు అన్నారు. బుధవారం పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామం సుగాలితాండలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరించారు.కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బలరాంరెడ్డి, అజ్జుగుట్ట భాస్కర్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ రామమల్లేశ్వర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు విశ్వనాథ్‌రెడ్డి, వైఎస్సార్సీపీ యూత్ కార్యదర్శి పాపయ్య యాదవ్, యూత్ కన్వీనర్ వేణుగోపాల్‌యాదవ్, మాజీ సర్పంచ్ బాదుల్లానాయక్, కుళ్లాయప్పనాయక్, వైఎస్సార్సీపీ నాయకులు డిష్ వెంకట్‌రెడ్డి, రామమల్లేశ్వర్‌రెడ్డి, ఎర్రబల్లె జగన్, మహేశ్వర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, బాబు, సుదర్శన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఉమారెడ్డి, ఉమేష్‌రెడ్డి, విజయ్, రఫి, రజాక్ పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి

వేముల : రాష్ట్రంలో పేదల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన సంక్షేమ సారథి సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని ప్రముఖ వైద్యుడు ఈసీ దినేష్‌రెడ్డి, ఓటర్లను కోరారు. మండలంలోని రాచకుంటపల్లె, యూసీఐఎల్ కాలనీలలో బుధవారం వైఎస్సార్సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ వెంకటబయపురెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరక శివకష్టారెడ్డిలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం వారు ఆర్థికంగా ఎదిగేందుకు అనేక సంక్షేమ పథకాలు అమలుచేశారన్నారు.వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, వైఎస్‌అవినాష్‌రెడ్డిలను ఎంపీగా ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మల్‌రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు శివశంకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాఘవేంద్రరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి

లింగాల : ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి, ఆయన సోదరుడు వైఎస్ అభినయ్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని అంకెవానిపల్లె గ్రామంలో వారు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామదేవత అయిన ఎర్రదొడ్డి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ పివి సుబ్బారెడ్డి, సర్పంచు మమత, మండల వైఎస్సార్సీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రామాంజులరెడ్డి, గ్రామ నాయకులు కాటేశ్వరయ్య, రవీంద్ర, ఈశ్వరయ్య, ఖాజా, హరినాథ, పెద్దరామయ్య, మహేశ్వర్‌రెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాఘవరెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జెండామాను వీధిలో ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్ కిరణ్‌కుమార్‌రెడ్డి



ఓట్లు అభ్యర్థిస్తున్న మండల ఇన్‌చార్జి చవ్వా దుష్యంత్‌రెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న ఈసీ దినేష్‌రెడ్డి తదితరులు



ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి



ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తున్న వైఎస్ అభినయ్‌రెడ్డి



ప్రచారం చేస్తున్న యువరాజ్‌రెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డి, తదితరులు